భక్తిశ్రద్ధలతో వేంకటేశ్వర రథోత్సవం


మేళ్లచెర్వు : వేంకటేశ్వరస్వామి రథోత్సవంలో భక్తులు

మేళ్లచెర్వు, ఆగస్టు 28 : మండల కేంద్రంలోని గోదా భూనీలా సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా రథోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు నరగిరినాథుని రంగభట్టరాచార్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి

మఠంపల్లి : నృసింహుడి ఆలయంలో ఉట్టి కొడుతున్న భక్తులు

మేళ్లచెర్వు 28 : మండల కేంద్రంలోని గోదా భూనీలా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. పత్యేక పూజల అనంతరం ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించి ఉట్లు కొట్టారు. కార్యక్రమంలో అర్చకులు నరగిరినాథుని రంగభట్టరాచార్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

బొడ్రాయిబజార్ : కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో బుధవారం రాత్రి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో కృష్ణ జన్మాష్టమి పర్వదిన వేడుకల్లో భాగంగా బుధవారం ఉట్లు కొట్టే కార్యక్రమం చేశారు. పూజా కార్యక్రమాల్లో దేవాలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు, బదిరీనారాయణచార్యులు, మూర్తి లక్ష్మీనరసింహమూర్తి, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు మార్కింగ్

జాన్‌పహాడ్ రోడ్డలో కొలతలు వేస్తున్న మున్సిపల్ సిబ్బంది

నేరేడుచర్ల, ఆగస్టు 28 : పట్టణ అభివృద్ధి పనుల్లో భాగంగా గతంలో పెట్టిన మార్కింగ్‌లను దాటి అక్రమ కట్టడాలు చేపట్టిన వాటిని తొలగించేందుకు బుధవారం మున్సిపల్ అధికారులు పరిశీలించి మార్క్ చేశారు. కాల్వ నిర్మాణం జరుగని చోట రోడ్డుకు ఇరువైపులా 33 అడుగుల్లోపు ఉన్న ఆక్రమణలు తొలగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి, డీఈ స్వాతి ఆదేశించారు. ప్రధాన కూడలి వద్ద రోడ్డుకు ఇరువైపులా ముందుకు వచ్చి బండ్లు పెట్టుకునేందుకు స్థలం కిరాయికి ఇస్తున్నారని పలువురు మున్సిపాలిటీ దృష్టికి తీసుకు రాగా పోలీసుల సహకారంతో వాటిని తొలగిస్తామన్నారు. డివైడర్ ఏర్పాటు చేసి బీటీ నిర్మాణంతో పాటు సెంట్రల్ లైటింగ్ చేపట్టనున్నట్లు మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ తెలిపారు. పనులకు అడ్డంగా ఉన్న వారికి ముందస్తుగానే సమాచారం అందించి పనులు సాఫీగా సాగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

శంభులింగేశ్వరాలయం దక్షిణ రాజగోపుర నిర్మాణ పనులు ప్రారంభం

భూమిపూజలో పాల్గొన్న గ్రామపెద్దలు

మేళ్లచెర్వు, ఆగస్టు 28 : స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో ఏడంతస్తుల దక్షిణ రాజగోపుర నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. రూ.55 లక్షలతో నిర్మించనున్న రాజగోపుర నిర్మాణ పనులకు ఇటీవల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శంభిరెడ్డి, ఈఓ కొండారెడ్డి, అర్చకులు రాధాకృష్ణమూర్తి, విష్ణువర్ధన్ శర్మ, సిబ్బంది, అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ కుట్రలో భాగంగానే తప్పుడు కేసులు : సైదిరెడ్డి

గోపాలపురంలో మాట్లాడుతున్న కొప్పుల సైదిరెడ్డి

హుజూర్‌నగర్ రూరల్, ఆగస్టు 28 : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ, కాంగ్రెస్ రహస్య ఒప్పందంలో భాగంగానే తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టారని మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. గోపాలపురంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల నాయకులు షేక్ అలీ, నరసింహారావు, బాలసైదులు, సుందరయ్య, సాయికుమార్ పాల్గొన్నారు.

'కల్మట్ తండాకు సాగునీరు అందించాలి'


వనితి ప్రతం అందిస్తున్న కల్మట్ తండా రైతులు

పాలకవీడు, ఆగస్టు 28 : మండలంలోని కోమటి కుంట చెరువు నుంచి కల్మట్ తండా గ్రామానికి సాగునీటిని అందించాలని తాసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రవీందర్‌రెడ్డికి ఆ గ్రామ ప్రజలు బుధవారం వినతి పత్రం అందించారు. కోమటికుంట చెరువు నుంచి కల్మట్ తండా గ్రామంలోని పొలాలకు సాగు నీరు వచ్చే కాల్వను కొంత మంది పూడ్చివేశారని అధికారులు స్పందించి కాల్వ పూడిక తీసి నీటిని అందిచాలని వారు వినతి ప్రతంలో కోరారు.

తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలి

నూతనకల్, ఆగస్టు 28 : తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేయాలని ఇన్‌చార్జి తాసీల్దార్ శ్రవణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన బీఎల్ఓల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS
FLAT FOR SALE
Flat No. 301, SAI SRI TOWERS OPP : Anjali School, Nirmala Hospital Road, SURYAPET Contact: 9848163659.
NLG-
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలగూడ : 9182777059

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే నాణ్యమైన వైద్యం

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

సూర్యాపేట ప్రభుత్వ జనరల్ దవాఖానలో డాక్టర్లకు సూచనలిస్తున్న కలెక్టర్ నందలాల్ పవార్

బొడ్రాయిబజార్, ఆగస్టు 28 : ప్రభుత్వ దవాఖానల్లోనే నాణ్యమైన వైద్య సేవలందుతాయని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సూర్యాపేట జిల్లా జనరల్ ఆసుపత్రిని బుధవారం ఆయన పరిశీలించి రోగులతో మాట్లాడారు. విష జ్వరాలతో పాటు డెంగ్యూకి సంబంధించి అన్ని మందులు, పరీక్షలు ప్రభుత్వ దవాఖానలో అందుబాటులో ఉన్నాయన్నారు. డెంగ్యూ వ్యాధిని ఎన్ఎస్ఓ పరీక్ష ద్వారా మాత్రమే నిర్ధారణ చేయవచ్చన్నారు. ప్రభుత్వ జనరల్ దవాఖానలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సూపరింటెండెంట్ శ్రీకాంత్, జనార్దన్, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తతో సేంద్రియ ఎరువులు తయారు చేయాలి : కలెక్టర్

సూర్యాపేట రూరల్ : తడి, పొడి చెత్త వ్యర్థాలతో సేంద్రియ ఎరువులను తయారు చేయాలని కలెక్టర్ అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ జమున నగర్ డంపింగ్ యార్డును బుధవారం కలెక్టర్ సందర్శించి మాట్లాడారు. ప్లాస్టిక్ వర్థాలను సైక్లింగ్ చేసి ఆదాయాన్ని పెంచాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. అంతకు ముందు డాగ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రావీణ్య పరీక్ష పారదర్శకంగా జరగాలి

సూర్యాపేట : జూనియర్ అసిస్టెంట్లకు నిర్వహించే కంప్యూటర్ ప్రావీణ్య పరీక్ష పారదర్శకంగా జరుగాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ సెంటర్‌లో బుధవారం వివిధ శాఖల్లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లకు కంప్యూటర్ ప్రావీణ్య పరీక్ష నిర్వహించారు. 54 మంది జూనియర్ అసిస్టెంట్లకు గాను 38 మంది పరీక్షకు హాజరైనట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఓ సుదర్శన్‌రెడ్డి, గఫ్ఫార్, అర్షద్, లావణ్య, క్రాంతి పాల్గొన్నారు.

సెప్టెంబర్ 30 నాటికి సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి

సెప్టెంబర్ 30 నాటికి 2023-24 వానకాలం, యాసంగి సీజన్ సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలని, అందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సివిల్ సప్లయ్ అధికారులతో బుధవారం సీఎంఆర్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో డీఎస్ఓ రాజేశ్వర్ రెడ్డి, సివిల్ సప్లయ్ డీఎం ప్రసాద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణమాఫీ

సూర్యాపేట రూరల్ : అర్హులందరికీ రూ.2లక్షల రుణమాఫీ అవుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. రేషన్ కార్డు లేని కుటుంబాల గుర్తింపులో భాగంగా బుధవారం మండల పరిధిలోని కాసరబాద గ్రామంలో చేపట్టిన ఇంటింటి సర్వేను ఆయన సందర్శించి మాట్లాడారు.

హాజరు శాతం పెంచాలి : కలెక్టర్

ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచి, విద్యార్థులకు ప్రతి రోజు 5 ఆంగ్ల పదాలు నేర్పించాలని కలెక్టర్ అన్నారు. కాసరబాద గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడి కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శి నవీన్, ఉపాధ్యాయులు వెంకటయ్య, లింగయ్య, సైదా, శైలజ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కాని రైతులు దరఖాస్తు చేసుకోవాలి : ఏఓ

తిరుమలగిరి : తొండ గ్రామంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న వ్యవసాయ అధికారులు

నేరేడుచర్ల, ఆగస్టు 28 : వివిధ కారణాలతో రుణమాఫీ కాని రైతులు స్థానిక వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఏఓ జావిద్ అన్నారు. రుణమాఫీ కాని రైతుల నుంచి బుధవారం దరఖాస్తులను స్వీకరించి ఆయన మాట్లాడారు. రుణం తీసుకున్న రైతులు ఏఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారికి తెలుపాలని కోరారు. తెల్ల రేషన్ కార్డు ఉండి రూ.2లక్షల లోపు రుణం తీసుకున్న వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆయన వెంట ఎఈఓలు, సిబ్బంది ఉన్నారు.

రుణమాఫీ దరఖాస్తుల స్వీకరణ

తిరుమలగిరి : మండలంలోని తొండ గ్రామంలో బుధవారం రేషన్ కార్డు లేకుండా రైతు రుణమాఫీ కాని రైతుల నుంచి మండల వ్యవసాయాధికారి నాగేశ్వర్‌రావు, ఏఈఓలు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 29వ తేది అనంతారం, మామిడాల, 30న నందాపురం, జలాల్‌పురం, 31న తాటిపాముల, గుండెపురి, సెప్టెంబర్ 3న వెలిశాల, మాలిపురం, 4న సిద్దిసముద్రం, తిరుమలగిరి, 5న బండ్లపల్లి గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించనున్నారు.

ఇంటింటి సర్వే

తిరుమలగిరి(నాగారం) : నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణకాంత్ రైతు రుణమాఫీ ఇంటింటి సర్వేను బుధవారం చేపట్టారు. కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాస్, రైతులు తదితరులు ఉన్నారు.

తిమ్మాపురంలో..

అర్వపల్లి : మండలంలోని తిమ్మాపురం గ్రామంలో బుధవారం రుణమాఫీ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారులు కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ కార్డు నంబర్లు, రుణాల వివరాలు ఇంటింటికి తిరిగి సేకరించారు. కార్యక్రమంలో ఏఓ పెండోట గణేశ్, ఏఈఓ నేరెళ్ల సత్యం, రైతులు పాల్గొన్నారు.

50 దరఖాస్తుల స్వీకరణ

మఠంపల్లి : మండలంలోని చౌటపల్లి గ్రామంలో 50 మంది దరఖాస్తు చేసుకునట్టు వ్యవసాయశాఖ అధికారి రవినాయక్ తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ భవన్, శ్రావ్య, ఉమ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మండల ప్రత్యేకాధికారి శంకర్


కేజీబీవీని పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి శంకర్

పాలకవీడు, ఆగస్టు 28 : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రత్యేకాధిధికారి శంకర్ అన్నారు. మండలంలోని కేజీబీవి, పీహెచ్‌సీని బుధవారం ఆయన సందర్శించి మాట్లాడారు. ఆయన వెంట ఎంపీడీఓ లక్ష్మి, ఎస్ఓ విజయ, వైద్యాధికారి నాగిని, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్ ఉన్నారు.

బీసీ డిక్లరేషన్ చేపట్టాలని మంత్రికి వినతి


మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందిస్తున్న బీసీ నాయకులు

కోదాడ రూరల్, ఆగస్టు 28 : రాహుల్ గాంధీ కామారెడ్డి బహిరంగ సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం కులగణన చేపట్టి రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి గాలి శ్రీనివాసనాయుడు, విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుధాకర్‌గౌడ్ ఉన్నారు.

పారదర్శకతతో పని చేయాలి : డీఆర్డీఓ అప్పారావు

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఓ అప్పారావు

చివ్వెంల, ఆగస్టు 28 : సెర్ప్ ఉద్యోగులు నిబద్ధత, పారదర్శకతతో పనిచేయాలని డీఆర్డీఓ అప్పారావు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశాలు, వార్షిక టార్గెట్, రికవరీలను నిబద్ధతతో చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు డీఆర్డీఓ సురేశ్, మండల ప్రత్యేకాధికారి కే జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ సంతోశ్ కుమార్, ఏంపీఓ దయాకర్, నరేందర్‌రెడ్డి, ఏపీఓ నాగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ పోరాట అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలి: సైదులు

బొడ్రాయిబజార్, ఆగస్టు 28 : విద్యుత్ చార్జీల పెంపునకు వ్యతిరేకంగా ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన పోరాటంలో అమరులైన విద్యుత్ పొరాట అమరవీరుల స్ఫూర్తితో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. స్థానిక ఎంవీఎన్ భవన్‌లో విద్యుత్ పోరాట అమరవీరుల 24వ వర్ధంతి సందర్భంగా బుధవారం వారి చిత్రపటాలకు నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో పులుసు సత్యం, సోమపంగ జానయ్య, వెంకటేశ్వర్లు, కుమార్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ అమరులకు నివాళి

నూతనకల్ : మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో విద్యుత్ అమరులకు సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు బొజ్జ శ్రీను, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, కూసు సైదులు, బత్తుల తిరుమలేశ్, బాణాల విజయ్‌రెడ్డి, ముండ్ల సంజీవ ఉన్నారు.

డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ

తిరుమలగిరి(తుంగతుర్తి), ఆగస్టు 28 : తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం జడ్పీహెచ్ఎస్‌లో అండెం ఫౌండేషన్ ఆధ్వర్యంలో డైనింగ్ హాల్, ప్రాథమిక పాఠశాలలో తరగతి గది నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు సునీతరాణి, శ్రీనివాస్, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బద్దం గౌతమ్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్యాపేట నుంచి తిరుమలగిరికి నైట్ బస్సు

అర్వపల్లి, ఆగస్టు 28 : సూర్యాపేట నుంచి తిరుమలగిరికి బుధవారం నుంచి రాత్రి 8గంటలకు సూర్యాపేట డిపోకు చెందిన బస్సు నడుపనున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఈ బస్సు ప్రతి రోజు రాత్రి 8గంటలకు సూర్యాపేట కొత్త బస్టాండ్ నుంచి బయల్దేరి రాత్రి 9 : 15నిమిషాలకు తిరుమలగిరికి చేరుకొని మరుసటి రోజు ఉదయం 5 : 30నిమిషాలకు తిరిగి సూర్యాపేటకు వస్తుందని, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ కోరారు.

హుడ్రా ఏర్పాటు చేయాలి : నరేందర్

హుజూర్‌నగర్, ఆగస్టు 28: హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన హైడ్రా మాదిరిగానే హుజూర్‌నగర్‌లో హుడ్రా(హుజూర్‌నగర్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ ఏజెన్సీ)ను ఏర్పాటు చేయాలని ఓయూ జేఏసీ నాయకుడు సోమగాని నరేందర్ గౌడ్, ప్రజా కళాకారుడు బాదేనర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టౌన్‌హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మానవ హక్కుల జిల్లా అధ్యక్షుడు మనోహర్, క్రాంతి, చిన్న మల్లయ్య, జావీద్ పాల్గొన్నారు.

లైంగిక దాడులను అరికట్టాలి : పీఓడబ్ల్యూ

బొడ్రాయిబజార్, ఆగస్టు 28 : మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులను అరికట్టాలని పీఓడబ్ల్యూ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని 60ఫీట్ల రోడ్ నుంచి గాంధీ విగ్రహం వరకు భారీ ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.శిరోమణి, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, రేణుక, చంద్రకళ, సూరం రేణుక, కోశాధికారి జయమ్మ, నాయకులు ఉన్నారు.

ప్రజా ఉద్యమ చైతన్య దీపిక గద్దర్

- రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి

గద్దర్‌కు నివాళులర్పిస్తున్న పటేల్ రమేశ్‌రెడ్డి

బొడ్రాయి బజార్, ఆగస్టు 28 : ప్రజా ఉద్యమాలకు చైతన్య దీపికై వెలుగొందిన ఘనత ప్రజా యుద్ధనౌక గద్దర్‌దేనని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, ఉస్మానియా యూనివర్శిటీ ప్రొఫెసర్ ఖాసీం అన్నారు. ఏపూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా బుధవారం శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన గద్దర్ గాన స్మరణ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం నంచి సభా స్థలి వరకు కోలాటాలు, డప్పు చప్పుళ్లు, కళాకారుల ఆట పాటలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర యువ పురస్కార అవార్డు గ్రహీత పసునూరి రవీందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్, వంగపల్లి ఉష, ఉపేందర్, నాగేందర్‌నాయక్, కట్ల మురళి, పుష్ప, ముత్తయ్య, షేక్ రషీద్, తేలు విజయ, గుద్దేటి చిన వెంకన్న, బాలస్వామి పాల్గొన్నారు.

గంజాయి సరఫరా చేస్తే పీడీ యాక్ట్ : ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

సూర్యాపేటటౌన్, ఆగస్టు 28 : గంజాయి కేసుల్లో ఉన్న వారిపై హిస్టరీ షీట్స్ నమోదు చేయాలని, అదే పనిగా నేరాలకు పాల్పడితే పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన నెలవారి సమీక్షలో ఎస్పీ హాజరై మాట్లాడారు. ప్రతి నెల 3వ బుధవారం యాంటి డ్రగ్స్ డేగా ప్రజలు, విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. మెరుగైన భద్రత, రక్షణ కల్పించడం, అక్రమ రవాణా అరికట్టడం, అనుమానస్పద వ్యక్తుల గుర్తింపు, నేరాల నివారణకు జిల్లా వ్యాప్తంగా కార్డన్ సెర్చ్, పెట్రోలింగ్, పోలీస్ బీట్స్ నిర్వహించాలని సూచించారు. సిబ్బంది విధులపై ఇన్‌స్పెక్టర్లు, డీఎస్పీల పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించాలని, సైబర్ నేరాల పట్ల జాగ్రత్తలు తెలియజేయాలన్నారు. అనంతరం పోలీసు వాహనాల కండీషన్‌ను పరిశీలించారు. ప్రజా ఫిర్యాదులు, డయల్ -100 ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని సూచించారు. ప్రజలు, యువతతో సత్సంబంధాలు కొనసాగించాలని సమస్యలు ఎదురైతే పోలీసులకు సమాచారం ఇచ్చేలా వనరులను బలోపేతం చేసుకోవాలన్నారు. సమావేశంలో ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, జనార్దన్‌రెడ్డి, డీఎస్పీలు రవి, శ్రీధర్‌రెడ్డి, డీసీఆర్‌బీ డీఎస్పీ మట్టయ్య, సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాస్‌రావు సిబ్బంది ఉన్నారు.

బదిలీలు సహజమే

- మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

ప్రసాద్‌ను సన్మానిస్తున్న చైర్‌పర్సన్ అన్నపూర్ణ, కౌన్సిలర్లు

బొడ్రాయిబజార్, ఆగస్టు 28 : ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమేనని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం నుంచి ఇత ర ప్రాంతాలకు బదిలీ అయిన ఉద్యోగులకు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, నీటి సరఫరా, ఎలక్ట్రికల్, మున్సిపల్ కాంట్రాక్టర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, ఈఈ కిరణ్, కౌన్సిలర్ శ్రీనివాస్, తాహేర్‌పాషా పాల్గొన్నారు.

పేద విద్యార్థులను ఆదుకోవడం అభినందనీయం : డీఈఓ అశోక్

నగదు బహుమతి అందుకున్న విద్యార్థులతో డీఈఓ అశోక్

పెన్‌పహాడ్, ఆగస్టు 28 : పేద విద్యార్థులను ఆర్థికంగా ఆదుకోవడం అభినందనీయమని డీఈఓ అశోక్ అన్నారు. మండల పరిధిలోని అనంతారం ఉన్నత పాఠశాలలో యాక్ట్ తెలంగాణ అసోసియేషన్ కాన్‌బెర్రా ఆస్ట్రేలియా సహకారంతో ఎడ్యుకేషనల్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాం-2024లో భాగంగా పది, తొమ్మిదో తరగతిలో ప్రతిభ కనబర్చుతున్న విద్యార్థులకు బుధవారం రూ.60వేలు నగదు బహుమతి ఆయన అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ నకిరేకంటి రవి, హెచ్ఎం మల్లారెడ్డి, ఏసీజీఈ శ్రీనయ్య, ఏఏపీసీ చైర్మన్ దంతాల వాణి ఉన్నారు.

డీఈఓ అకస్మిక తనిఖీ

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామ పంచాయతీ పడమటి తండాలోని ఎంపీపీఎస్, అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం డీఈఓ అశోక్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థుల హాజరు సక్రమంగా ఉండేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

పరిసరాలను శుభ్రం చేయాలి : సీఈఓ అప్పారావు

పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న సీఈఓ వి.అప్పారావు

మఠంపల్లి, ఆగస్టు 28 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీఈఓ అప్పారావు అన్నారు. మండల కేంద్రంలోని సాంఘ